



# కరపత్రం

SINCE 2014

బుధవారం నవంబర్ 12 2025 | సంపుటి : 2 | సంచిక : 38 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## బాంబు దాడి నిందితులను వదలబోం

- ♦ భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
- ♦ బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్11 :** దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను.

2 లో

## సునీత వ్యాఖ్యలు సత్యదూరం

- ⊙ సానుభూతి పొందే ప్రయత్నం
- ⊙ తిప్పికొట్టిన మంత్రి పొన్నం



2లో..

**హైదరాబాద్,నవంబర్11 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

### అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే మొగ్గు

**హైదరాబాద్,నవంబర్11 :** తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి.

2 లో



## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

- ♦ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి
- ♦ సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు

**న్యూఢిల్లీ,నవంబర్11 :** ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

మిగతాద్ది 2 లో

## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు



- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,నవంబర్11 :** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు.

2 లో



## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

### సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవర కొండ

హైదరాబాద్,నవంబర్11



2లో..

## బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### ఆరుగురు మావోయిస్టుల మృతి

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.



2లో..

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం

– పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో…పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు.




## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- » సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- » క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- » షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- » పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

2లో..

**హైదరాబాద్,నవంబర్11 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.



## బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

- » అత్యధికంగా 67.14శాతం ఓటు హక్కు వినియోగం
- » ఓటేసిన దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు
- » కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్

2లో..

**పాట్నా,నవంబర్11 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ప్రకటించారు. 20 జిల్లాల పరిధిలోని 122 సీట్లకు మంగళవారం పోలింగ్ జరిగింది. ఈ విడతలో 3.7కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ సమయం ముగిసే సమయానికి అత్యధికంగా 67.14శాతం



2 లో

## ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తా

- » లక్షమంది మహిళలను వ్యస్థాపకులుగా తీర్చిదిద్దుతా
- » ఎంస్ఎంఈ పార్కును ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**ఒంగోలు,నవంబర్11 :** ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలనేది తమ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అలాగే చిన్నతరహార పరిశ్రమలు పెట్టేందుకు వచ్చే వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. స్థానికంగా ఉన్న అవకాశాలు వినియోగించుకుని యువత ముందుకు రావాలన్నారు. ఈ క్రమంలో మహిళలు కూడా అవాకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఈ ఏడాది లక్ష మంది మహిళలను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామన్నారు. వినూత్న ఆలోచనలతో కొత్త పరికరాలను విద్యార్థులు తయారుచేయాలని సూచించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడులో సీఎం పర్యటించారు.

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి

అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్లు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమిర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

మొదటి పేజీ తరువాయి

యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు.

ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం

మొదటి పేజీ తరువాయి

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి

ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు.నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు.

ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# బాంబు దాడి నిందితులను వదలబోం

మొదటి పేజీ తరువాయి

బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం.
కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

మొదటి పేజీ తరువాయి

అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు.మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తా

మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇవాళ 329 ఎకరాల్లో 15 పారిశ్రామిక పార్కులను సీఎం ప్రారంభించారు. 587 ఎకరాల్లో మిగిలిన 35 ప్రభుత్వ, ప్రైవేటు ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండం నాయునపల్లిలో చేనేత పార్కుకూ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిలో ప్రజలను భాగం చేస్తున్నాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. వారు ఇచ్చిన భూమిని అభివృద్ధి చేసి వారికి అప్పగిస్తున్నాం. రాష్ట్రంలోని వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు నిర్మిస్తాం. రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొచ్చాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ఏపీ బ్రాండ్‌ను మళ్లీ తీసుకొస్తున్నాం. పెట్టుబడులు తీసుకొచ్చి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాం. 20 లక్షల ఉద్యోగాలంటే చాలా మంది అవహేళన చేశారు. ఇప్పటికే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ వారమంతా పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. పెట్టుబడులతో పాటు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. కష్టపడి పనిచేసే అద్భుత యువత ఏపీలో ఉంది. గత వైకాపా పాలనలో పారిశ్రామికవేత్తలను బెదిరించడంతో వారు పారిపోయారని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పలు జిల్లాల్లో మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

మొదటి పేజీ తరువాయి

**బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ కేసులో నటుడు విజయ్‌దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విజయ్ దేవరకొండను గంటకుపైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమిషన్లపై ఆరా తీసినట్టు సమాచారం. విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుకగేటు నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.**

# బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

మొదటి పేజీ తరువాయి

మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి విడతలోనూ రికార్డు స్థాయిలో 65.9శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు 67.14 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్ నమోదు అయింది. కతిహార్‌లో 75.23 శాతం, పూర్ణిమలో 73.79 శాతం, సుపౌల్‌లో 70.69 శాతం, పూర్వీ చంపారణ్‌లో 69.31 శాతం పోలింగ్ నమోదు అయింది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పోలింగ్ శాతం నమోదు అయింది. నవాడలో 57.11 శాతం, రోహ్తాస్‌లో 60.69 శాతం, మధుబనిలో 61.79 శాతం, అర్వాల్‌లో 63.06 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక, ఎన్నికలు జరిగిన 122 స్థానాల్లో వివిధ ప్రధాన పార్టీల నేతలతో సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2000లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57శాతం నమోదు కాగా.. ఇప్పటివరకు ఇదే గరిష్ఠం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

మొదటి పేజీ తరువాయి

వివిధ సర్వేల ఆధారంగా అక్కడ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ముందంజలో ఉండగా బిఆర్ఎస్ రెండోస్థానంలో ఉంది. ఇక బిజెపి అతి తక్కువ ఓట్ల శాతంతో మూడో స్థానంలో ఉంది. చాణక్య స్ట్రాటజీస్ కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం, బిజెపి 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. మొత్తంగా అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం కనిపించింది. దీంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

## ఎంపీ అరవింద్ మెట్ పల్లి పర్యటన
### - బీజేపీ శ్రేణుల ఘన స్వాగతం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మంగళవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్ తన జిల్లా పర్యటనలో భాగంగా మెట్ పల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు, పట్టణాధ్యక్షులు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పలువురు బిజెపి, బిజెవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవుల హక్కుల సాధనకు సిద్ధం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
జగిత్యాల జిల్లా యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, కోరుట్ల మండలం సర్వరాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ, యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులను సాధించుకుని, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సంఘాన్ని బలోపేతం చేయడం, సమస్యల పరిష్కారం, సభ్యత్వ నమోదు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా 36 మంది సభ్యులు సంఘంలో చేరారు. బీనవేణి మల్లేష్ ను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మెటుపల్లిలో స్వర్ణామృత ప్రాశన వికాస తరంగణి
### - చిన్న జీయర్ స్వామివారి ఆశీస్సులతో కార్యక్రమ నిర్వహణ

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో స్వర్ణామృత ప్రాశన వికాస తరంగణి కార్యక్రమం జరిగింది. మెట్ పల్లి శాఖ శ్రీ చెన్నకేశవ నాథ స్వామి దేవస్థానంలో ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.



ఈ ఆయుర్వేద ఔషధం పదహారు సంవత్సరాలలోపు పిల్లలలో జ్ఞాపక శక్తిని, మేధాశక్తిని, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. మాటలు సరిగా రాని పిల్లలకు, అరుగుదలను పెంచి శారీరిక దారుఢ్యతను మెరుగుపరచడానికి, వయస్సుకు తగ్గ ఎదుగుదలలో లోపాలను సరిచేయడానికి, శారీరిక మానసిక ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇది ఉపయోగపడుతుంది.వివరాలకు ఫోన్ నెం: 9440775111 పై సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## మెట్పల్లిలో ఉచిత క్యాన్సర్ శిబిరం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో మెట్పల్లి పట్టణ, గ్రామీణ ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. బసవతారక హాస్పిటల్ వైద్యులు రవి శంకర్, రేణుక, ప్రవళిక ఈ శిబిరంలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ పేదల సేవా కార్యక్రమాలకు అంకితమైందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త, ఆర్థిక మోసాల పట్ల కోరుట్ల పోలీస్ సూచనలు

**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల ఎంపిడివో రామకృష్ణ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి ఆధ్వర్యంలో అయిలాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, యువత సైబర్ నేరాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామచంద్రం కూడా పాల్గొన్నారు.

## హిజ్రాల దాడి, లక్ష డిమాండ్, తీవ్ర గాయాలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా చీర్యాలలోని బాలాజీ ఎనక్లేవ్లో సదానందం అనే వ్యక్తి గృహప్రవేశం చేస్తుండగా హిజ్రాలు వచ్చి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వలేనని చెప్పడంతో వారు తిట్టి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత మరో 15 మందితో తిరిగి వచ్చి సదానందం, కుటుంబ సభ్యులపై కర్రలతో దాడి చేసి పారిపోయారు. ఈ దాడిలో సదానందం తలకు గాయాలయ్యాయి. హిజ్రాల ఆగడాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పోలీసులు హిజ్రాలను అదుపుచేయాలి**

ఏ శుభ కార్యం జరిగినా హిజ్రాలమంటూ గ్యాంగులు కార్యస్థలానికి వచ్చి గొడవలు చేస్తున్నారు.
ఏకంగా పూజా కార్యక్రమం దగ్గరికి వచ్చి డిస్టర్బ్ చేస్తున్నారు.
పాపం కొజ్జాలు అని కొంత మంది, శుభ కార్యంలో గొడవ ఎందుకని కొంతమంది ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.
కొజ్జాల మాదిరి వేషాలు వేసుకుని రౌడీలు ఇలా దౌర్జన్యాలకు ఎగబడుతున్నారు.
వీరితో విసిగి పోయిన వారు గట్టిగా మాట్లాడితే చివరికి దాడులు చేసి దౌర్జన్యానికి పాల్పడడం కూడా మొదలయ్యింది.
హిజ్రాల వేషాల్లో గ్యాంగులకు గ్యాంగులు ఇలా శుభకార్యాల్లో ఇబ్బందులు సృష్టించి గొడవలు చేయడం చట్ట వ్యతిరేకం పోలీసులు ఈ దొంగ హిజ్రాల సంగతి తేల్చాలని, ఇలాంటి బూటకపు కొజ్జాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ముగిసిన అందెశ్రీ అంత్యక్రియలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్కేసర్లోని ఎన్ఎఫ్సీ నగర్లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ముగిశాయి. పోలీసుల మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతకుముందు లాలాపేటలోని ఆయన నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. ఈ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి సంబంధాలు కుదరడం లేదని ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఘట్కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో గోల్కొండ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి బోర నరేష్ గౌడ్ (30) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ జిల్లా, ఆత్మకూరుకు చెందిన నరేష్ గౌడ్, నాలుగేళ్లుగా పెళ్లి సంబంధాలు చూస్తున్నా కుదరకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ
### - ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన పవన్ రాజ్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతోపాటు జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు.ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సిఎస్ కె ఐ ఫౌండర్ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్విన్ బంగారం, బొడిగె క్రాంతి కుమార్ బి. భవ్యష్, సరస్వతి, సిహెచ్ సూర్య జయచంద్ర, ఎల్,రానా విరాట్, వెండి పతకాలు, సిద్ధు,బి.దీవెర్ష్ జి. విగ్నయ్య, జి. వేదనశీ, పి. కార్తీక్, ఎన్. సన్మయ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒకినవా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె. వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్లు మొండయ్య, సంపత్ కుమార్, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, లింగయ్య, లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనికరపు రాజశేఖర్, ఎం. తిరుపతి, లోలోపు రాజు, తదితరులు అభినందించారు.



## 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యండి

- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, నవంబర్ 11**
బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకాశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టునున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

## జూబ్లీహిల్స్ విజేత కాంగ్రెస్

- బీసీలు, మైనార్టీలు ఆశీర్వదించారు
- భారీ మెజారిటీతో.. నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, నవంబర్ 11**
జూబ్లీహిల్స్ సూపర్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం జరిగిన జూబ్లీహిల్స్ సూపర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని, జూబ్లీహిల్స్ విజేత కాంగ్రెస్ అని హనుమకొండ జి డబ్ల్యు ఎం సి 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీలు, మైనారిటీలు అండగా నిలబడి ఆశీర్వదించారని వారన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు, పార్టీ శ్రేణులకు, నాయకులకు ఈ సందర్భంగా సయ్యద్ రజాలి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఢిల్లీ దుర్ఘటన చాలా బాధాకరం

- సంఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, నవంబర్ 11**
ఢిల్లీలో జరిగిన బాంబు దాడి తనను కలిచివేసిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. దాడిలో మరణించిన వాళ్లకు సంతాపం తెలియజేస్తూ..బాధితుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని, ఇలాంటి దాడులకు పాల్పడిన దోషులను ఎట్టి పరిస్థితుల్లోను వదిలిపెట్టొద్దని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దాడిపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆధ్వర్యంలో పలువురు చేరిక

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, నవంబర్ 11**
ఆదివాసి తోటి సంఘానికి రాష్ట్ర కోశాధికారిగా ఎంపికైన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని గణేష్ నగర్ కు చెందిన చెడుమాకి బిక్షపతిని శాలువాతో సత్కరించి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ.. రాజ్యాంగ పరంగా రావలసిన ఆదివాసి హక్కుల కోసం ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ ప్రశ్నించే గొంతుగలా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. అందులో ప్రథమంగా తెలంగాణ ఆదివాసి జాగృతి నిర్మాణ దశలో ఉన్నందున ఆదివాసీ నాయకులు విచ్చేసి ఆదివాసి ఉద్యమ పంతాను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.



అందుకు ఆదివాసి జాగృతి తమ వెంట నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఆదివాసి తోటి తెగ విద్యా , ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తపరచారు. అన్ని రంగాలలో ఆదివాసి తోటి జాతి తో పాటు అన్ని ఆదివాసి తెగలు అంచలంచలుగా ఎదగాలని ప్రతి ఉద్యమంలో జాతి సమస్యలు పరిష్కరించడంలో ముందుండి, ఆదివాసి ఆకలి అరుపులను భావి తరాలకు మరియు సమాజానికి తెలియ చెప్పడంలో పరిష్కరించే దిశగా
ప్రతి ఘటిస్తున్న ఉద్యమ నాయకుల వెన్నంటి నడివాలని మరియు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశలో పోరాటాలు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి జాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షు కురుసంగి వేణు,
ఆదివాసి జాగృతి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఆత్రం పురుషోత్తం, నిజమాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు మడావి మంజుల,ఆదివాసి జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా జాగృతి నాయకులు కుతాడి కుమార్, తోటి యువజన సంఘం కరీంనగర్ జిల్లా కో-కన్వీనర్ శడుమాకి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఛత్తీస్ఘడ్లో మరో భారీ ఎన్కౌంటర్
### ఆరుగురు మావోయిస్టుల మృతి

**కరపత్రం ప్రతినిధి రాయపూర్,నవంబర్11**
ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్జీ, ఎస్టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్గన్లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్రేంజ్ ఐజీ సుందర్రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**- ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన పవన్ రాజ్**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతోపాటు జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సిఎస్ కె ఐ ఫౌండర్ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్విన్ బంగారం, బొడిగె క్రాంతి కుమార్ బి. భవ్యష్, సరస్వతి, సిహెచ్ సూర్య జయచంద్ర, ఎల్,రానా విరాట్, వెండి పతకాలు, సిద్దు,బి.దీవెర్ష్ జి. విగ్నయ్య, జి. వేదనశ్రీ, పి. కార్తీక్, ఎన్. సన్మయ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒకినవా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె. వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్లు మొండయ్య, సంపత్ కుమార్, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, లింగయ్య, లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనికరపు రాజశేఖర్, ఎం. తిరుపతి, లోలోపు రాజు, తదితరులు అభినందించారు.

## మైనారిటీ స్కూల్లో ఘనంగా మైనారిటీ వెల్ఫేర్ డే







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, నవంబర్ 11..**
మైనారిటీ వెల్ఫేర్ డే నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా జమ్మికుంట( ఇందిరానగర్)కు చెందిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ 1 పాఠశాలలో మంగళవారం రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జన్మదినం రోజును పురస్కరించుకొని నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషనల్ డే ను ఘనంగా ప్రిన్సిపల్ నాధియా ఫర్నాజ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య కళలతో ఆటపాటలతో పలువురిని ఆలకించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో జిల్లా మరియు రాష్ట్రంలో పథకాలు సాధించిన విద్యార్థులకు విద్యలో మండల టాపర్లకు జిల్లా టాపర్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైనారిటీ నాయకులు, జమ్మికుంట ఖురేషి మజీద్ అధ్యక్షులు ఎండి జాకీర్, ముఫ్తి మాసూం సహాబ్, ఎండి చాంద్, జయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డి,లతోపాటు ఉపాధ్యాయురాల్లు విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అందెశ్రీ మృతి పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
తెలంగాణ పోరాటానికి జయజయహే తెలంగాణ పాట ద్వారా జనాన్ని చేతన్యం చేస్తూ ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయుడు, మరెన్నో గేయాలు, మరెన్నో బతుకుపోరాటల రచయిత, మనల్ని వదిలి వెళ్లడం కవులు, కళాకారులకే కాదు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరనిలోటుగా భావిస్తూ ఆయన కుటుంభసభ్యులకు ప్రఘాడ సానుబూతిని తెలియచేశారు. డాక్టర్ అందె శ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే కోరారు.

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ స్పీకర్ మధుసూదనా చారి




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 11**
తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మాజీ ఎమ్మెల్యే మధుసూదనా చారి జమ్మికుంట పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.
మంగళవారం మాజీ స్పీకర్ దేవాలయానికి రాగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకారపు రమేష్ విశ్వబ్రాహ్మణులు ఘన స్వాగతాన్ని పలికారు. అనంతరం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన మాజీ స్పీకర్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆధ్వర్యంలో పలువురు చేరిక



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 11**
ఆదివాసి తోటి సంఘానికి రాష్ట్ర కోశాధికారిగా ఎంపికైన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని గణేష్ నగర్ కు చెందిన చెడుమాకి బిక్షపతిని శాలువాతో సత్కరించి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది.
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా రావలసిన ఆదివాసి హక్కుల కోసం ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ ప్రశ్నించే గొంతుగలా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు.
అందులో ప్రథమంగా తెలంగాణ ఆదివాసి జాగృతి నిర్మాణ దశలో ఉన్నందున ఆదివాసీ నాయకులు విచ్చేసి ఆదివాసి ఉద్యమ పంతాను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.
అందుకు ఆదివాసి జాగృతి తమ వెంట నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు.
ఆదివాసి తోటి తెగ విద్యా , ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తపరచారు.
అన్ని రంగాలలో ఆదివాసి తోటి జాతి తో పాటు అన్ని ఆదివాసి తెగలు అంచలంచలుగా ఎదగాలని ప్రతి ఉద్యమంలో జాతి సమస్యలు పరిష్కరించడంలో ముందుండి,
ఆదివాసి ఆకలి అరుపులను భావి తరాలకు మరియు సమాజానికి తెలియ చెప్పడంలో మరియు పరిష్కరించే దిశగా
ప్రతి ఘటిస్తున్న ఉద్యమ నాయకుల వెన్నంటి నడివాలని మరియు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశలో పోరాటాలు ఉండాలని తెలియజేశారు.
**ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి జాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షు కురుసంగి వేణు,**
ఆదివాసి జాగృతి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఆత్రం పురుషోత్తం, నిజామాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు మడావి మంజుల,ఆదివాసి జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా జాగృతి నాయకులు కుతాడి కుమార్, తోటి యువజన సంఘం కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ శడుమాకి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

**- వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి**
**- పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా**
**- నిరంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు**
**- మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ, రాజన్న సిరిసిల్ల,**
స్కూల్స్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

## సహాయం కోరడం బలహీనత కాదు... అది మానసిక ధైర్యానికి సంకేతం

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 11:**
పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై అధిక పని ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, చెడు అలవాటు వంటి కారణాలతో కొంతమంది సిబ్బందిలో మానసిక ఆందోళన, నిస్పృహ పెరగడంతో, పోలీసు సిబ్బందిలో వ్యక్తిగత భద్రతా ప్రమాణాలు, మానసిక స్థైర్యం, స్వీయ క్రమశిక్షణ, విధి నిర్వర్తనలో ప్రవర్తనా నియమావళి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోలీస్ కమీషనర్ ప్రత్యేక చోరువతో వైద్య నిపుణులు సహాయంతో అవగాహన కార్యక్రమం కమీషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులు హాజరై సిబ్బందితో మాట్లాడారు. పోలీసు సిబ్బంది విధి నిర్వర్తనలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వ్యవహారించాలన్నారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరమని సూచించారు. ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలు రాకుండా మానసిక బలాన్ని పెంపొందించే మార్గదర్శకాలు సిబ్బంది మధ్య పరస్పర సహకారం కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, వ్యక్తిగత సంతోషం మరింత మెరుగుపడుతుందని, స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవనశైలి, కుటుంబ సమతుల్యత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎంవి ఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్..

**- కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 11:**
ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ రోజు పరిధిలోని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. ఆబస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా లతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీ లలో డీసీపీ, ఏసీపీ లు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.

## అందెశ్రీకి కళాకారుల అంతిమ వీడ్కోలు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11**
ప్రసిద్ధ వాగ్గేయకారుడు, కవి అందెశ్రీ అంతిమయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కళాకారులు పాల్గొని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను కలిసి పరమశించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అందెశ్రీ మరణం కళా, సాహిత్య రంగానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ గీతాన్ని అందించిన అందెశ్రీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంచరులతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ద్రావిడ సాహిత్య సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, జనజాగృతి కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయిని సమ్మన్న, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బోయిని రాజశేఖర్, పొన్నాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.